APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 07-01-2025 | సంపుటి : 15 | సంచిక : 176 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




కుప్పంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టు

2లో



అందుబాటులోకి ఆరాంఘర్-జూ పార్క్‌పై ఓవర్

2లో

## వెళ్లాక మళ్లీ నోటీసులు!

### మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసీబీ తీరు

- ఏసీబీ ఆఫీసు ఎదుట హైడ్రామా
- లాయర్లతో వచ్చారని కేటీఆర్ అడ్డగింత
- ఆఫీసులోకి అనుమతించని ఏసీబీ
- తిరిగి వెళ్లిపోయిన మాజీమంత్రి
- సాయంత్రం తిరిగి నోటీసులు జారీ



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ఫార్ములా ఈ- కారు రేసు కేసు విచారణపై సోమవారం ఏసీబీ ఆఫీసు వద్ద హైడ్రామా కొనసాగింది. విచారణ కోసం ఆఫీసుకొచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌ను ఆఫీసు ఎదుట అడ్డుకున్న ఏసీబీ అధికారులు మరోమారు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనానికి దారి తీసింది. ఈ నెల 6న విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు గత శనివారం నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం కేటీఆర్ విచారణకు ఏసీబీ ఆఫీసుకు వెళ్లారు. ఆయన కారును ఆఫీసు ఎదుటే ఏసీబీ అధికారులు అడ్డుకున్నారు. ఒంటరిగానే ఆఫీసులోకి రావాలని కేటీఆర్‌కు సూచించారు. అయితే, తన వెంట లాయర్లు కూడా వస్తారని, లాయర్ల ఎదుటే తనను విచారించాలని కేటీఆర్ కోరారు. అందుకు అంగీకరించని ఏసీబీ అధికారులు.. ఆయన్ను లోపలికి అనుమతించలేదు. ఈ క్రమంలో కేటీ ఆర్, ఏసీబీ అధికారులకు కాసేపు చర్చ జరిగింది. లాయర్ల ఎదుట విచారించ డానికి అభ్యంతరమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. పోలీసుల తనకు నమ్మకం లేదని, బలవంతంగా తనపై కేసు రుద్దాలని చూసే అవకాశం ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. చాలాసేపు అక్కడే వేచి ఉన్న కేటీఆర్.. అనంతరం ఏసీబీ ఉన్నతాధికారులకు విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియపరిచి, అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**మళ్లీ నోటీసులా..?**

మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈనెల 9వ తేదీన విచారణకు హాజరు కావాలని సోమవారం సాయంత్రం జారీ చేసిన నోటీసుల్లో పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా గచ్చిబౌలిలోని కేటీఆర్ నివాసంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే తన ఇంట్లో ఏసీబీ సోదాలు జరుగుతాయని ఉదయమే కేటీఆర్ మీడియాతో చెప్పటం గమనార్హం. ఆయన చెప్పినట్టుగానే ఏసీబీ అధికారులు సాయంత్రానికి ఆయన నివాసంలో సోదాలకు పాల్పడటం సంచలనంగా చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు సోదాలు జరుగుతుండగానే మరోవైపు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఫార్ములా ఈ రేసు కేసులో ఇప్పటికే

మిగతా 2వ పేజీలో...

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా

- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం



**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడా నికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా

మిగతా 2వ పేజీలో...



### ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

- కృత్రిమ మేధ విస్తరించడంలో కలసి పనిచేస్తాం

2లో




### ఈపీఎఫ్ఓ పెన్షన్ కనీసం రూ.5 వేలు చేయాలి

- ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి
- నిర్మలా సీతారామన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి

2లో



### 2001లోనే హెచ్ఎంపీ వైరస్ !

- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడి
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచన
- శ్వాసకోశ వైరస్‌లపై కేంద్రానికి ఐసీఎంఆర్ నివేదికలు

2లో



### కారులో ఇద్దరు సజీవదహనం

- ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు
- దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి

2లో



## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

- తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం
- మరో ఆరుగురి పరిస్థితి విషమం
- బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

**రాయపూర్- నీలగిరివార్త :** ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన

మిగతా 2వ పేజీలో...

## త్వరలో బుల్లెట్ ట్రైన్

- ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం
- చర్లపల్లి రైల్వే టర్మినల్ జాతికి అంకితం
- వర్చువల్‌గా రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం
- దేశంలో కొత్తపుంతలు తొక్కుతున్న రైల్వే




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి



ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను

మిగతా 2వ పేజీలో...

## హైదరాబాద్‌కు సమానంగా వరంగల్!

- నగరాన్ని అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి
- హన్మకొండలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం



**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :** సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ వరంగల్ జిల్లాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తర్వాత హైదరాబాద్కు సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని, దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధి పై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారని. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, 6 వేల కు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పూడికతిత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని అన్నారు. హైదరాబాదులో లాగా వరంగల్ లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఈరోజు లాంచనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. దేశంలో టిజిఆర్టీసీని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గృహ నిర్మాణశాఖ సంబంధించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని అన్నారు. గత ప్రభుత్వం గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. ఇందిరమ్మ

మిగతా 2వ పేజీలో...



## బిఆర్ఎస్ శకం ముగిసింది

- వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం

**ఆదిలాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు

మిగతా 2వ పేజీలో...

## తెలంగాణలో ఓటర్లు 3,35,27,925

### వివరాలు వెల్లడించిన ఎన్నికల సంఘం



**హైదరాబాద్- నీలగిరివార్త :** పంచాయతీల ఎన్నికలకు రాకముందే అధికారులు షెడ్యూల్ ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ నివేదికలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,35,27,925 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,66,41,489 మంది, మహిళా ఓటర్లు 1,68,67,735 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 2,829 మంది ఉన్నట్లు తెలిపారు. అలాగే యువ ఓటర్లు (వయస్సు 18-19 సంవత్సరాలు) 5,45,026 మంది, సీనియర్ ఓటర్లు (వయస్సు 85, అంతకంటే ఎక్కువ) 2,22,091 మంది, ఓవర్సీస్ ఓటర్లు 3,591 మంది, ఖచిఆ ఓటర్లు

మిగతా 2వ పేజీలో...

# ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

**కృత్రిమ మేథ విస్తరించడంలో కలసి పనిచేస్తాం**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తా మని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తా మన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్- అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. 'సాంకేతికత, రక్షణ, అంతరి క్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్- అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్- అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ-దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్- అమెరికా మధ్య సహ కారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని పూర్తి స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు.

# ఈపీఎఫ్ఓ పెన్షన్ కనీసం రూ.5 వేలు చేయాలి

- ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి
- నిర్మలా సీతారామన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి




**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. 2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడిఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

# కారులో ఇద్దరు సజీవదహనం

**ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి**



**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు. కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పినట్లు సమాచారం. ఘటనాస్థలిలో 3 పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ స్వస్థలం యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమ్ములపేట కాగా, యువతి మేడ్చల్ జిల్లాకి చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# హైదరాబాద్‌కు సమానంగా వరంగల్!

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం లో ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ళు, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తూ, 4 సంవత్సరాల లో 80 లక్షల ఇళ్ల నిర్మించే లక్ష్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలని దృఢ సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అన్నారు. జనవరి 31 లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నీరుపేదలకు అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు దరకాస్తూ చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎం పి డి ఓ కార్యాలయంలో ఆఫ్ లైన్లో దరకాస్తూ చేసుకోవాలని, అధికారులు యాప్ లో నమోదు చేస్తారని అన్నారు. గత ప్రభుత్వం మొండి గొడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా , ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామని తెలిపారు. గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులకు కేటాయించి తలుపులు, మరమ్మతులకు అయిన ఖర్చు చెల్లిస్తామన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా25 లక్షల 65 వేల మంది రైతులకు రూ 22 వేల కోట్ల 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు. రైతు భరోసా విషయంలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించామని తెలిపారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 26వ తేదీ నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా క్రింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు చెల్లిస్తామని అన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్సు ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల లో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరకాస్తూ లు స్వీకరిస్తామని అన్నారు.

# కుప్పంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టు

- ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి
- ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగం
- 'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆవిష్కరించిన సిఎం బాబు




**చిత్తూరు- నీలగిరివార్త :** మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని.. వీటి కారణంగా ప్రజలపై బిల్లుల భారం తగ్గుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. 60 యూనిట్లు వాడుకోవచ్చు.. మిగతా 120 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేయొచ్చన్నారు. ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగించుకోవచ్చని, అదనంగా మరో రూ.5వేలు వరకు ఆదాయం వస్తుందని సీఎం వెల్లడించారు. ప్రజలు భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదన్నారు. ఈ సందర్భంగా 'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ఆవిష్కరించారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు నడిమూరు గ్రామంలో సోలా సోలరైజేషన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది. మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు. ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువని చెప్పారు.

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా

మొదటిపేజీ తరువాయి..

పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం,



పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# అందుబాటులోకి ఆరాంఘర్- జూ పార్క్‌పై ఓవర్

- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన
- పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో ఆరంఘార్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లై ఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడవు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్. సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం దీనికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరంఘార్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్



పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు సులువుగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హట్స్, శాస్త్రీపురం, హసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా దీనిపైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరంఘార్-జూ పార్క్ ఫ్లై ఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ చాలా అందమైన నగరమని.. ఇక్కడ ఉండే ప్రజలంతా ప్రేమానురాగాలతో ఉంటారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అక్బరుద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 'ఓల్డ్ సిటీలో ఇంత పెద్ద ఫ్లై ఓవర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రూ.301 కోట్లతో సివరేజ్ పనులు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. వర్షం నీరు, మురుగు నీరు కలవకుండా వేర్వేరు లైన్ ఏర్పాటు చేయడం సంతోషం. మురుగు నీరును కూడా బాగు చేయడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని.. దీంతో మూసీలో మురుగు లేకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది.'అని వివరించారు. గత ప్రభుత్వం ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తామని అన్నారని.. కానీ చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఓల్డ్ సిటీకి ప్రతి రోజు వేల సంఖ్యలో టూరిస్ట్‌లు వస్తారని.. ఓల్డ్ సిటీని మరింత డెవలప్ చేస్తే టూరిజం మరింత పెరిగే అవకాశం ఉందని సూచించారు. ప్రభుత్వం తీసుకొస్తామన్న టూరిజం పాలసీలో మక్కా మసీదుతో పాటు ఇతర మసీదులను కూడా చేర్చితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఓల్డ్ సిటీలో కూడా హైరేంజ్ అపార్ట్‌మెంట్ కల్చర్ వస్తుందన్నారు. కొత్తగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రిపై ప్రభుత్వం దృష్టిసారించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. సిటీలో ఉన్న స్టేడియాలను పొలిటికల్ పార్టీ మీటింగ్స్ ఇవ్వకుండా స్పోర్ట్స్‌ను పెంచే విధంగా ఉండాలన్నారు. ఓల్డ్ సిటీ నుంచి ఒలంపిక్స్‌లో మెడల్స్ తీసుకువచ్చే ఫుడ్ బాల్ ప్లేయర్స్ ఉన్నారని.. వారికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఓల్డ్ సిటీలో హిందూ- ముస్లిం అనే తేడా లేకుండా కలిసిమెలిసి ఉంటారన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకొస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి అక్బరుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు.

# త్వరలో బుల్లెట్ ట్రైన్

మొదటిపేజీ తరువాయి..

నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

**మెట్రో విస్తరణకు సహకరించండి : సీఎం రేవంత్**

రాష్ట్రంలో మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకరించాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకామనీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభిస్తున్నందుకు ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. డ్రైపోర్టు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**రైల్వేలో సంస్కరణలు తీసుకొచ్చాం! కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

పదేళ్ల పాలనలో భారత రైల్వే శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడారు. ?413 కోట్లతో ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నిర్మించామని పేర్కొన్నారు. తెలంగాణ లో 100 శాతం లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని అన్నారు. హైదరాబాద్ నుంచి దేశంలోని అన్ని ముఖ్య పట్టణాలకు కనెక్టివిటీని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. పెద్దపల్లి మినహా రాష్ట్రంలోని 32 జిల్లలకు జాతీయ రహదారుల అనుసంధానం చేశామనిగుర్తుచేశా రు. ఎంఎంటీఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ?వెయ్యి కోట్ల ఇంకా రావాల్సింది ఉందన్నారు. వారుఇవ్వకపోయినా యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ పొడిగించామని అన్నారు. అదేవిధంగా కొమురవెల్లిలో కూడా రైల్వే స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని కిషన్ రెడ్డి తెలిపారు.

**ప్రణాళికాబద్ధంగా మూడు రంగాల్లో అభివృద్ధి : బండి**

ఎన్డీఏ రాకముందే రైల్వే స్టేషన్లు ఎలా ఉండేవి? ఇప్పుడు ఎలా ఉన్నాయో? స్పష్టమైన మార్పు కనిపిస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రణాళికా బద్ధంగా మూడు రంగాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైల్వే, రోడ్లు, విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 32 వేల కోట్లతో రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం నిధులు విడుదల చేసిందని పేర్కొన్నారు. ?2 వేల కోట్లతో అమృత్ స్కీం కింద రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 430 కోట్లతో ఆత్యాధునిక టెర్మినల్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పని చేసుకోవాలి.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.



**రైల్వే నెట్‌వర్క్ పెంచేలా సహకారం అందించాలి .మంత్రి శ్రీధర్**

తెలంగాణరాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత కొత్త రైల్వే లైన్లు కావాలని ఎన్నో ఏళ్లుగా అడిగామని, తాము కూడా కేంద్రానికి సాకారం అందించామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రైల్వే నెట్‌వర్క్ పెంచేలా సహకరించాలని కోరారు. ఇప్పుడు ప్రారంభించనున్న ఈ టెర్మినల్ కు రైల్వే అప్రోచ్ కు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కేంద్రం కూడా అవసరమైన నిధులు విడుదల చేయాలని,అప్రోచ్ రోడ్లు, ప్రయాణీకుల కోసం కేంద్రం కొంత సహకరించాలని కోరారు.

**ఎయిర్‌పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల నిర్మాణం : ఎంపీ ఈటల**

ఈసందర్భంగాఎంపీఈటలరాజేందర్ మాట్లాడుతూమోదీ గొప్పమనసుతో ?400 కోట్లకు పైగా ఖర్చు చేసి టెర్మినల్ నిర్మించారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో రైల్వే స్టేషన్లలో దుర్గంధంతో ఉండేవి. ఇప్పుడు ప్రపంచంతో పోటీపడేలా రైల్వే స్టేషన్‌లను నిర్మిస్తున్నారని అన్నారు. రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టులను తలపించేలా నిర్మిస్తున్నారని చెప్పారు.

## హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

**ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక**

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు.

అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.



# 2001లోనే హెచ్‌ఎంపీ వైరస్ !

- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడి
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచన
- శ్వాసకోశ వైరస్‌లపై కేంద్రానికి ఐసీఎంఆర్ నివేదికలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** హెచ్‌ఎంపీ వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దేశ ప్రజలకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా చెప్పారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారని తెలిపారు. దీన్ని మొదటి సారిగా 2001లో గుర్తించారని తెలిపారు. ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోందని చెప్పారు. వైరస్ గాలి, శ్వాస ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఇది శీతాకాలం, వసంత రుతువు ప్రారంభంలో అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుందని అన్నారు. ఈ కేసులున్న చైనాతో పాటు పొరుగు దేశాలలో పరిస్థితిని ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ నిశితంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు. శ్వాసకోశ వైరస్‌ల నివేదికలను ఐసీఎంఆర్ ఎప్పటికప్పుడు కేంద్రానికి తెలియజేస్తుందని చెప్పారు. భారతదేశంలో సాధారణ శ్వాసకోశ వైరల్ పాథోజెన్‌లలో ఏ విధమైన పెరుగుదల కనిపించలే దని తెలిపారు. పరిస్థితిని సమీక్షించేందుకు జనవరి 4వ తేదీన డైరెక్టర్ జనరల్ ఫర్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన పర్యవేక్షణ బృందం సమావేశం జరిగిందని చెప్పారు. దేశంలోని ఆరోగ్య వ్యవస్థలు నిఘా నెట్‌వర్క్‌లు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. ఆరోగ్య సవా ళ్లకు తక్షణమే స్పందించడానికి దేశం సిద్ధంగా ఉందని అన్నారు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నా మని చెప్పారు.

# వెళ్లాక మళ్లీ నోటీసులు!

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్‌ను ఏ1గా పేర్కొనగా ఏసీబీ,ఈడీ వరుస గా నోటీసులు జారీ చేస్తోంది. ఇవాళ ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు వెళ్లిన కేటీఆర్‌ను లాయర్లు ఉన్నారనే కారణంతో విచారణకు అనుమతించలేదు.

# తెలంగాణలో ఓటర్లు

మొదటిపేజీ తరువాయి..

5,26,993 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. 18 నుంచి 19 సంవత్సరాల వయసున్న ఓటర్లు - 5,45,026, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ ఓటర్లు - 2,22,091, ఎన్ఆర్ఐ ఓటర్లు - 3,591, ప్రత్యేక ప్రతిభావంతులు ఓటర్లు - 5,26,993 మంది ఉన్నారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 ఓటర్లు ఉన్నారు.

# బిఆర్ఎస్ శకం ముగిసింది

మొదటిపేజీ తరువాయి..

పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

మొదటిపేజీ తరువాయి..

సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సఅందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతాదళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 7 -1 -2025





## అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 6



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ఆయి న ముకుల గ్రామ ము మాలపాలెమునకు చెందిన( ఎస్సీ) సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడైన మట్టుపల్లి వెంకటేశ్వర్లు ( వెంకీ ). తండ్రి. మ ట్టుపల్లి. గాలయ్య(65) అనారోగ్యముతోమృతి చెందారు. సమాచారం అందుకున్న దోర్నాల సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి, మ ట్టుపల్లి. గాలయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాలయ్య ( మృతుడు). అంత్యక్రియలకు, దోర్నాల సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి మృతుని భార్య మట్టుపల్లి గాలెమ్మకు ఐదువేల రూపాయలను (5000).సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డైవర్ యూనియన్,సభ్యులు ,వెంకటేశ్వర్లు,కాశి, అనిల్, పాల్గొన్నారు.

## 15000 వేల రూపాయల పెన్షన్ తీసుకునే వారిపై వెరిఫికేషన్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 6.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం లో, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారము డిఎంహెచ్వో పెన్షన్స్,( మంచ మంచానికి పరిమితమై)15000 రూపాయలు పెన్షన్ తీసుకునే రోగుల యొక్క స్థితిని తెలుసుకునుటకు వెరిఫికేషన్ సోమవారం జరిగింది. దోర్నాల మండలంలో 12 మంది రోగులను డాక్టర్ బంధం పరిశీలించడం జరిగింది. దోర్నాల–4సచివాలయం పరిధిలో,3 ముగ్గురు, దోర్నాల–3 సచివాలయం పరిధిలో1,ఒకరు., దోర్నాల –2 సచివాలయం పరిధిలో1,ఒకరు.– చిన్నగుడిపాడు సచివాలయం పరిధిలో–2, ఇద్దరూ, పెద్ద బొమ్మలాపురం సచివాలయం పరిధిలో –5మంది.రోగులను, డాక్టర్ బృందం పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్,సయ్యద్ అబ్దుల్ కలాం, డాక్టర్, వి.సాయి కిరణ్,డాక్టర్, ఏ. శంకర్ రెడ్డి, దోర్నాల ఎంపిడిఓ నాసర్ రెడ్డి, సి హెచ్ ఓ,మందగిరి. రాజేష్, సచివాలయ సిబ్బంది,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంఎస్, మరియు ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్




పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 6.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, అసనాబాద్ గ్రామములో రబి 2024 కాలంలో ఈ పంట నమోదు చేసిన పంట పొలాలను వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్, సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఈ తనిఖీ లో,హ సనా బాద్ గ్రామ ము లో వ్యవసాయ సహాయకులకు పలు సూచనలు చేశారు. పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేయాలని, రైతులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయాలని అన్నారు.పంటల భీమ పథకం గురించి రైతులకు వివరించారు. ఎన్.పి. ఎస్.ఎస్ .యా ఫ్ ప్రతి రైతుకు ఇన్స్టాల్ చేసి యాప్ మీద రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ ఓ.చైతన్య కుమార్, వి.ఏ. ఏ లు శివ నాయక్, పార్వతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్యను పరిష్కరించండి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 6.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొర్రపోలు గిరిజన గూడెంలో నీటి సమస్యఉంది. ప్రతి ఇంటికి కులాయి ప్రభుత్వం వేసినారు. తాగునీటి కుళాయిల ద్వారా త్రాగునీరు రాకపోవడంతోచెంచు గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,దాసరి కొండయ్య సోమవారం తెలిపారు. కొర్రపోలు గిరిజన గ్రామములో ఉన్న నీటి ట్యాంకు, బోరు మోటర్ చెడిపోవటముతో నీ టి సమస్య అధికంగా ఉందని దాసరి.కొండయ్య తెలిపారు. చిన్నారుట్ల, చెరువుగూడెం, బయన్న స్వామి గూడెం, లలో ఉన్నగిరిజనులకు త్రాగేందుకు చుక్క నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని,దాసరి. అంకన్న ఆవేదన వ్యక్తం చేశారు.కావున సంబంధిత అధికారులు, శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్పందించి,,బోరు మోటర్ ను మరమ్మతులు చేసి ,త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, ఐటీడీఏ గౌర్నని %శీ%గ్ బాడీ నెంబ రు. దాసరి.అంకన్న.సోమవారం కోరారు.

## దేవుని రాజ్యసవార్తలు ప్రకటించాలి

### చర్చ్ ఆఫ్ క్రిస్ట్ డైరెక్టర్ డి.పి. యేసయ్య

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి



మనుషులు కల్పించే పద్ధతులు దైవపదేశములని, కాకుండా దేవుని ఉపదేశములు బోధిస్తూ దేవుని రాజ్యసవార్తను ప్రకటించాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డి.పి. యే సయ్య అన్నారు. పెద్దదోర్నాల మండలం క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇమాంజలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారము రామచంద్ర కోట గ్రామ ములో సువార్తికుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు యూనియన్ నాయకులు తంగిరాల. యాకోబు అధ్యక్షతన జరిగింది. ఎర్రగొండపాలెం నియోజకవర్గ చేదురి. లక్ష్మయ్య మాట్లాడుతూ దేవుని రాజ్య సువార్తను ప్రకటించడంతో పాటు సువార్తికులు సంక్షేమం కాకుండా ప్రధానమని, యూనియన్ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు బరిగెల. దేవయ్య మాట్లాడుతూ సహోదరులు ఐక్యత కలిగి ఉండు టమే ల నీ, దైవకార్యాన్ని ఐకమత్యముతో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలోయూనియన్ నాయకులు దర్శనం. యోహాన్,మాకం.అబ్రహం, చేదురి. పాల్, ఎల్కపాటి. ఇమ్మానియేల్,శాంతి వర్ధన్, గౌతమ్. చిన్న ఎల్లయ్య, సింగ.ఆవులయ్య, సింగ. వెంకటేశ్వర్లు, సింగ. ఏసులు, మాన్ల. వెంకటేశ్వర్లు,( యవహాన్ ),. తంగిరాల. సురేషు, పూర్ణ కంటి. యాకోబు,స్వాతిక్,కిన్నెర. దేవ దానం,పూర్ణ కంటి. జాషువా, పులిగుజ్జు. ప్రభుదాసు,పోలయ్య,బాల యేసు,పలువురు సువార్తికులుపాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించండి

- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి
- వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:





ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు సమస్యలపై జిల్లాలోని ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, పెన్షన్లు, ఇతర సమస్యలపై అర్జీలను సమర్పించారు. ఈ రోజు (96) దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను వేగవంతం చేయాలని, ఇప్పటికే సర్వే చేసిన వివరాల్లో రూఫ్ వివరాలు, గోడల వివరాలు పరిశీలించాలని అన్నారు. ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు, దివ్యంగుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇళ్లు వివరాలు రేపటి లోగా సమర్పించాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఇండ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలని అన్నారు. గత వేసవి కాలంలోని సమస్యలు దృష్టిలో ఉంచుకొని వచ్చే వేసవి లో త్రాగు నీటి సమస్యలు రాకుండా అద్దె బోర్లు పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని, మురికి కాల్వల్లోని చెత్తను తొలగించాలని, మురికి కాలువల్లోని నీరు రోడ్ల పైకి రాకుండా చూడాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలన్నారు. ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. నర్సరీల్లో మొక్కలను వందశాతం సంరక్షించాలని తెలిపారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారి క్షేత్ర పర్యటనలో అన్ని అంశాలపై సమీక్షించాలని, పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాంపల్లి రవీందర్ మృతి ఎల్ఐసికి తీరని లోటు

- దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో శ్రద్ధాంజలి ఘటించిన బ్రాంచ్ మేనేజర్ ఉద్యోగులు డివోలు ఏజెంట్లు
- రవీందర్ సేవలను కొనియాడిన పలువురు
- మంచి ఉద్యోగిని కోల్పోయాం
- దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్



దేవరకొండ నీలగిరి వార్త

నిన్నటిదాకా మాతోటే ఉండి మాలో ఒకడిగా ఉద్యోగం కలసి మెలసి పనిచేసిన ఉద్యోగి నేడు లేడన్న నిజం నమ్మలేకపోతున్నాం....అందరిని నవ్వుతూ పలకరించే శ్రమజీవి కామ్రేడ్ రవీందర్ నాంపల్లి ఏలోకాన ఉన్న ఆయన ఆత్మకు శాంతి కలగాలని ముక్తకంఠంతో నివాళులర్పించారు.... భౌతికంగా తమ దగ్గర లేకపోయినా ఆయన చేసిన మంచి పనులు ఎల్ఐసి ఎన్నటికీ మరిచిపోదని ఏజెంట్లు ఉద్యోగ సహ ఉద్యోగులు కన్నీటి కన్నీటి పర్యంతమయ్యారు అని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ అన్నారు...... శనివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందిన నాంపల్లి రవీందర్ అంత్యక్రియలు ఆయన సొంత గ్రామాల్లో నిర్వహించారు .ఈ సందర్భంగా మరణ వార్త విన్న దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ తన మిత్ర బృందంతో కలిసి అంతిమయాత్రలో పాల్గొని దహన సంస్కారాలను నిర్వహించడానికి ఏర్పాట్లను చేసి పాడేమోసి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చి అండగా ఉంటామని రవీందర్ కు ఆత్మకు శాంతి చేకూర్చారు .దిగ్బంధికరమైన సంఘటనతో తిరిగిరాని లోకాలకు వెళ్లిన నాంపల్లి రవీందర్ కు శ్రద్ధాంజలి ఘటించడం కోసం కార్యాలయం మొత్తం ఏకమై ఆయనకు నివాళు లర్పించారు. దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో హెచ్ జి ఏ గా పనిచేస్తున్న నాంపల్లి రవీందర్ మృతి ఎల్ఐసి కి లోటని దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ అన్నారు. గుండెపోటుతో మృతి చెందడంతో సోమవారం బ్రాంచ్ కార్యాలయంలో దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆయన చిత్రపటానికి ఉద్యోగులు ఏజెంట్లు డివోలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు అనంతరం బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశామని ఎల్ఐసి పక్షాన అతనికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు క్లాస్ త్రీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నరేందర్ ,కార్యదర్శి లక్ష్మీనారాయణ, డి వో లు లిమియా నాయక్ శంకర్ నాయక్ ఆఫీసర్స్ శైలజ, లక్ష్మీ, ప్రసన్న ,కె .వి .ప్రసాద్, ఏబీ ఎమ్ ముని నాయక్ సీనియర్ ఏజెంట్లు గాజుల రాజేష్ బుడిగ వెంకటయ్య , ఎను గొంటి



ఎల్లయ్య, లియాఫీ బ్రాంచ్ అధ్యక్షులు సపావాట్ నిరంజన్, పి.శంకరయ్య, ఎన్ రాములు జి వెంకటేశ్వర్లు ఇమ్మడి భద్రయ్య, జి. వెంకటేశ్వర్లు , గులాం అహ్మద్ పాషా, కే రామన్ ఎం .పర్వత రెడ్డి, జోగిరెడ్డి వి శ్రీనివాస్ తార్య మేడ సైదులు బద్దెల సత్యనారాయణ ,ఎన్. రాములు, ఆంజనేయులు, వినయ్ కుమార్, పరమేష్ , ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

- విద్యార్థి పై దాడి చేసి వాతలు వచ్చే విధంగా కొట్టిన యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
- భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:






ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ మండల గోపాల్పేట్ గ్రామంలో ఉన్న కేరళ పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కలెక్టర్ కి భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతూ ఫిజులు కట్టకపోతే ఇష్టానుసారంగా దౌర్జన్యంగా దాడి చేసి వాతలు వచ్చే విధంగా కొడుతున్నారు. గతంలో ఇదే విధంగా జరిగితే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోలేకపోయారు. మండల విద్యా శాఖ అధికారి ఏలాంటి పర్యవేక్షణ లేకపోవడం, చర్యలు తీసుకోకపోవడం వల్లే యాజమాన్యం విద్యార్థులను బెదిరింపులకు పాల్పడుతూ విద్యను వ్యాపారం చేస్తున్నారు.రేకుల షెడ్ లో పాఠశాలను నడుపుతూ సరైన సౌకర్యాలు లేకుండా ఒక్క రూమ్ లో 80 నుంచి 100 మంది విద్యార్థులు కూర్చోబెడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కేరళ పాఠశాల గుర్తింపు ను రద్దుచేసి యాజమాన్యంపై చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యశ్వంత్, జిల్లా నాయకులు శ్రవణ్, అభిలాశ్, శ్రేయస్,తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ధర్నా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ అనుబంధ సంఘం సివిల్ సప్లై హమాలీ ల ఆధ్వర్యంలో కామారెడ్డి ఆర్డిఓ ఆఫీస్ నుండి బైక్ ర్యాలీగా స్టేషన్ రోడ్ పాత బస్టాండ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ కు ర్యాలీగా బయలుదేరిన హమాలి కార్మికులు ఏఐటీయూసీ నాయకులు అనంతరం కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఆరు రోజులవుతున్న సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి సమస్యలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎగుమతి దిగుమతి రేట్లు ఈఎస్ఐ పీఎఫ్ ఏరియాస్ పని భద్రత సొంత గోదాములు నిర్మించాలని అలాగే ఎగుమతి దిగుమతి రేట్లను 29 రూపాయలకు ఒప్పందమైన ప్రభుత్వము సివిల్ సప్లై కమిషనర్ అనేక సమస్యలు ఒప్పుకున్న కనీసం ఇప్పటివరకు జీవో నమోదు చేయకుండా ఆరు రోజులుగా కాలయాపన చేస్తున్నారని, జీవో అడుగుతే పోలీసులతో అరెస్టు చేయించడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, సివిల్ సప్లై హమాలి గౌరవాధ్యక్షులు ఎల్. దశరథ్, బీరయ్య బాలరాజ్ సాయిలు మైపాల్ సాయిలు నాందేవ్ పద్మ బాజీ భీమయ్య శ్రీనివాస్ కృష్ణ రవి అశోక్ పందరి భూమయ్య దశరథ్ చెన్నయ్య సంతోష్ శ్రీనివాస్ సంపత్ బాలమల్లు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏడు గోదాముల కార్మికులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రైతు బిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు

**. సమస్య చెప్పిన వెంటనే స్పందించి రెండు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించిన మంత్రి**

**. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల సీనియర్ నాయకులు గూడేలి నవీన్ కుమార్**

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 06



ఎల్కతుర్తి మండల కేంద్రంలో తురకదాని మర్లు వైపున్న రైతులు 24 గంటలు కరెంటు ఉన్నప్పటికీ సాగు పంట ఎక్కువగా ఉండడంతో 24 గంటలు కరెంటు బావి బోర్లు నడవడంతో అధికలోడుతో ఇబ్బంది పడుతున్న సమస్యను హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గురువారం రోజున ఎల్కతుర్తి మండల పర్యటనలో భాగంగా పలు గ్రామాల సమస్యలు వినతులు స్వీకరించడానికి వచ్చిన తరుణంలో తురకదానిమర్లు వైపున ఉన్నటువంటి రైతు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడేలి నవీన్ కుమార్ రైతుల సమస్యలను వివరించిన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే మంజూరు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పడంతో 24 గంటల సమయంలో రెండు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి రైతులకు సమస్యలు తలెత్తకుండా చేసినటువంటి రైతు బిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మరియు కరెంట్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడేలి నవీన్ కుమార్.

# వీరభద్ర సన్నిధిలో డిఎస్పి ప్రత్యేక పూజలు



భీమదేవరపల్లి: జనవరి 6 నీలగిరి వార్త న్యూస్

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ దేవస్థానంల సోమవారం రోజున ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ డిఎస్పి సిహెచ్ నాగేందర్ గౌడ్ కొత్తకొండ వీరభద్రుని దర్శించుకున్నారు. గతంలో భీమదేవరపల్లి ఎస్సైగా పనిచేసిన సమయంలో వీరభద్ర స్వామి తమకు ఇష్ట దైవమన్నారు. కోరిన కోరికలు తీర్చే స్వామిగా వీరభద్ర స్వామి ని తాను ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినంలో కొత్త కొండకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటనని డిఎస్పి వెల్లడించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు డిఎస్పి కి స్వాగతం పలికారు.

# వైరస్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్న కార్పొరేట్ కార్యాలయాలు



హైదరాబాద్ జనవరి 6 నీలగిరి వార్త

చైనా లో ప్రారంభమైన హెచ్ ఎం పి వి వైరస్ భారత్ దేశంలో కూడా ప్రవేశించడంతో మళ్లీ కరోనాటి పరిస్థితులు దాపురించేలా ఉన్నాయి. కార్పొరేట్ కార్యాలయాలలో హైదరాబాద్ ప్రాంతంలో రద్దీ ఉన్న ప్రదేశాలలో ఉద్యోగులు మాస్కులు ధరించేలా యాజమాన్యాలు చర్యలు మొదలుపెట్టాయి జనాల తాకిడి ఉన్న ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఇకపై మాస్కులు ధరించాలని కార్యాలయాలకు వచ్చేటప్పుడు తప్పనిసరి మాస్కు ధరించాలని యాజమాన్యాలు గట్టిగా వార్నింగ్ ఇస్తున్నాయి ఇకపై మాస్కులు ధరించాలని వైద్యులు కూడా సూచించడంతో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నారు బెంగళూరులో ఇవాళ ఒక్కరోజే 3 హెచ్ ఎం పి వి వైరస్ పాజిటివ్ కేసులు నమోదు కావడంతో కార్పొరేట్ ఆఫీసులలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ఎస్ టి యు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్




ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ఎస్ టి యు అవిశ్రాంతంగా పోరాడుతున్నదని హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. హుజూర్ నగర్ క్యాంప్ హైస్కూల్లో మండల నోడల్ అధికారి బి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఎస్టియు డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగపై పరిరక్షణకు ఎస్టియు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు అత్తి వెంకటేశ్వర్లు షేక్ మా భాష మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లు, సిపిఎస్ రద్దు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలని కోరారు. వేతన సవరణ సంఘాన్ని నియమించి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు జిల్లా, మండల నాయకులు పాలూరి అంజయ్య,మైసయ్య, పుత్లీబేగం, అనూష, బిల్లా రామనాథం, శ్రీనివాస్ కుమార్, జయరామ్, కళింగ రెడ్డి, కె వెంకటేశ్వరరావు, దేవిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# కుల నిర్మూలనకు కమ్యూనిజం మార్క్సిజం పనికి రాదా..?

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోఫిక్ అలీ..**

కూకట్ పల్లి జనవరి 6 నీలగిరి వార్త




కుల నిర్మూలన జరుగ కుండా కమ్యూనిజం ఎలా వస్తుంది అనే ప్రశ్న సరి అయిందే.కుల నిర్మూలన మాత్రమే కాదు అన్ని రకాల అసమానతలను వివక్ష తలను తొలగించకుండా కమ్యునిజం వచ్చే సమస్యే లేదు.మార్క్సిజం కూడా అదే చెప్పింది.ప్రపంచంలో మార్క్స్ కు ముందే సమాజంలో మనుషుల మధ్య ఎక్కువ తక్కువ పోవాలని కోరుకున్న తత్వ వేత్తలు సోషలిస్ట్ లు వున్నారు.సమానత్వం కమ్యునిజం గురించి విస్తారంగా రాసినారు.మన దేశంలో బుద్ధుడు సమానత్వం కోరుకున్నాడు. అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోఫిక్ అలీ అన్నారు.వీరందరు ఆదర్శ సమాజం కోరుకున్నారు.వీరు ఆనాటి సమాజంలో గొప్ప మానవతావాదులు. కానీ సమానత్వం ఏ విధంగా సాధించాలో వీరు శాస్త్రీయంగా చెప్పలేదు. వారు చెప్పక పోవడానికి ఆనాటి వెనుక బడిన ఉత్పత్తి సంభందాలు కలిగిన సమాజ పరిమితి మాత్రమే.ఆ సిద్దాంతాలు అన్ని వూహాజనిత సోషలిజంగానే మిగిలి పోయినవి అని ఆయన అన్నారు.

యూరప్‌లో పారిశ్రామిక విప్లవాలు జరిగి పెట్టుబడి దారి విధానం అభివృద్ధి అయిన పరిస్థితిలో పెట్టుబడి దారి సమాజ వర్గ వైరుధ్యాలే సోషలిస్ట్ సాధనకు కావాల్సిన భౌతిక పరిస్థితులను సిద్ధం చేసింది.పెట్టుబడి దారులు కార్మిక వర్గాలుగా వర్గ పోరాటంగా మార్చివేసింది. పెట్టుబడి దారి వ్యవస్థలో జరిగే పెట్టుబడిదారి వైరుధ్యాలను శ్రమ దోపిడీని విశ్లేషించడం ద్వారా పెట్టుబడిదారి సమాజ పతన అనివార్యత ఏ విధంగా సంభవిస్తుందో మార్క్స్ పెట్టుబడి గ్రంథంలో లోతైన విశ్లేషణ చేసినాడు అని ఆయన అన్నారు.ఒకనాటి వూహాజనిత సోషలిస్ట్ భావనలను ఆదర్శాలను మార్క్స్ ఎంగెల్స్ శాస్త్రీయంగా విప్లకరించినారు. అదే శాస్త్రీయ సోషలిజం.ఈ విషయాలను కమ్యూనిస్ట్ ప్రణాళిక ,శాస్త్రీయ గ్రంధంలో సైతం వివరించారు.పెట్టుబడిదారీ సమాజంలో వర్గ వైరుధ్యాలు అనివార్యంగా రెండు వర్గాల మధ్య తీవ్రమైన వర్గ పోరాటంగా కొనసాగుతుంది.వర్గ పోరాటాన్ని చైతన్యయుతంగా ముందుకు తీసుకు పోవడం ద్వారా, శ్రామిక రాజ్యం అధికారం ద్వారా, సకల అసమానతలను రద్దు చేయడానికి ,మార్చడానికి, కావాల్సిన విధానం అనుసరించడం ద్వారా కమ్యునిజం వస్తుంది.కమ్యునిజం అనేది సోషలిజం విజయం తరువాత మాత్రమే వస్తుంది. దానికి సుదీర్ఘ సంఘర్షణ అవసరం అవుతుంది. అని ఆయన అన్నారు.సోషలిస్ట్ విప్లవ విజయానికి ముందు చేసే వర్గ పోరాటంలో అన్ని రకాల దోపిడీ అణిచివేత వివక్షలకు వ్యతిరేకంగా వర్గ పోరాటం కొనసాగుతుంది.

వర్గ పోరాటం అంటే అన్ని రంగాల్లో అన్ని రకాల వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటం వుంటుంది.కుల నిర్మూలనా కోసం , పితృ స్వామ్య నిర్మూలన కోసం, మత నిర్మూలన కోసం పోరాటం వుంటుంది.ఈ మొత్తం పోరాటంలో శ్రామిక వర్గ రాజ్యాధికార పోరాటమే కీలకమైనది.ప్రధాన మైనది.రాజ్యాధికారం అనే కీలకమైన ప్రధానమైన కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేసే వారు సంస్కరణ వాదులు అవుతారు.సంస్కరణ అవసరం ఐనదే కానీ కీలకమైన ప్రధానమైన కేంద్ర కర్తవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేయడం ద్వారా శ్రామిక వర్గం అధికారం లోకి వస్తే అన్ని రకాల అసమానతలను వివక్షలను రూపు మాపడానికి చట్టాలు చేయడం ,చైతన్యం చేయడం జరుగుతుంది.ఈ క్రమం లో సోషలిస్ట్ సమాజంలో సైతం వర్గ పోరాటం వుంటుంది. శ్రామిక వర్గ అధికారముతో కమ్యూనిస్ట్ సమాజానికి పరివర్తన కొనసాగుతుంది. ఈ పోరాటం వంకర టింకర లతో వుంటుంది. సంక్షిప్తంగా ఇదే మార్క్సిస్ట్ సిద్ధాంత అవగాహన అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోఫిక్ అలీ అన్నారు.

# నూతనంగా వికాస్ నీతి యాప్‌నుదీశాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్




ప్రజా సమస్యలను ప్రణాళిక బద్ధంగా, సకాలంలో సమస్యల పరిష్కారానికై నూతనంగా వికాస్ నీతి యాప్ ను, మల్కాజ్ గిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మల్కాజ్ గిరి ప్రజలకు మరింత చేరువయ్యేందుకు వారి సమస్యలను పరిష్కరించే క్రమంలో నూతన యాప్ ఎంతగానో దోహదపడుతుం దని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ యాప్‌ను రూపొందించినట్లు ప్రతి ఒక్కరికి సులభంగా అవగాహన వచ్చేలా టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్కాజ్ గిరి నియోజకవర్గంలో అధికారపక్షంలో ఉన్న నాయకుడు అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. మల్కాజ్ గిరి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ పోరాటాలు చేస్తున్నప్పటికీ స్థానికంగా అధికారుల వ్యవహరి శైలి సరిగా లేదని ఆరోపణలు చేశారు. స్థానికంగా ఉండే అన్ని శాఖల అధికారుల నుండి సహాయ సహకారాలు కొరవడినట్లు తెలిపారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే ప్రజలకు నష్టం చేకూర్చిన వాళ్ళం అవుతామని కలిసే పని చేసుకుంటూ ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేద్దామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్చార్జి మంత్రులు నిధుల విషయంలో సానుకూలంగా ఉన్నప్పటికీ అధికారుల వైఖరి మాత్రం ప్రతికూలంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు శాఖలకు చెందిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అవినీతిని ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం మరిన్ని పోరాటాలు చేసి మల్కాజ్ గిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు.

# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

నీలగిరి వార్త గరిడేపల్లి..



గరిడేపల్లి పి యస్ పరిధిలో సోమవారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి యస్ .ఐ నరేష్ మండల కేంద్రంలోని గడ్డిపల్లి మోడల్ సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. యస్.ఐ నరేష్ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటీఎం కార్డ్ వివరాలు, ఓటీపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లు గా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు

గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థిని విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నరసయ్య, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ ఎంతో మేలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-



మోకాలు నొప్పులతో బాధపడే వారికి అత్యాధునిక పద్ధతి అయిన రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ ఎంతో ఉపయోగపడుతుందని సోమాజిగూడ యశోద ఆసుపత్రి డాక్టర్ దాచేపల్లి సునీల్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ జాజు హోటల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజీలో చదువు అభ్యసించిన అనంతరం 10 సంవత్సరాలు లండన్ లో అత్యాధునిక పద్ధతుల ద్వారా శిక్షణ పొందానని 2014లో భారతదేశానికి వచ్చి ఇప్పటివరకు అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి 18000 పైగా చేశానని తెలిపారు. భారతదేశంలో నేను చేస్తున్న సేవలు గుర్తించి బ్రైటింగ్ టన్ హాస్పిటల్ మాంచెస్టర్ ఉత్తర కొరియా వారు ఆరు నెలల క్రితం నా సేవల గాను స్వర్ణ పతకం అదేవిధంగా టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ సైన్స్ వారు నా సేవలో ఒక నెల క్రితం లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవార్డుని అందించారని పేర్కొన్నారు. మోకాళ్ళ అరుగుదలను ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిత్య జీవితంలో ఇబ్బందులకు గురికాకుండా ఉండాలంటే ఈ పద్ధతి ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ ఆపరేషన్ అనంతరం స్వల్ప సమయంలో ఫిజియోథెరపి పద్ధతి ద్వారా ఆపరేషన్ చేసుకున్న పేషెంట్స్ త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని, ఇటీవల సూర్యపేట కు చెందిన అర్చకులు మంత్రమూర్తి శంకరమూర్తి, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి సంజీవరావు, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆపరేషన్ అనంతరం త్వరగా కోలుకున్నామని చెప్పారు. ఆరోగ్య భద్రత, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్, ఈ హెచ్ ఎస్, అన్ని రకాల ఇన్సూరెన్సులు వర్తిస్తాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ యు.పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ టి. రాంప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక పంచాయతీ ఎన్నికల తర్వాత బి.ఆర్.ఎస్ దుకాణం బంద్... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



హైదరాబాద్ జనవరి 6 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల తరువాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పింక్ చొక్కా వేసుకున్న వారికే డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారని ఇల్లు లేని నీరుపేదలను విస్మరించారని ధరణి నీ పూర్తిగా ప్రక్షాళన చేశామని మంత్రి చెప్పారు బిఆర్ఎస్ చీఫ్ కేసిఆర్ తను చేసిన తప్పుల వల్ల అసెంబ్లీకి రమ్మంటే రావడం లేదని ఆయన దుయ్యబట్టారు. అంతకుముందు అంటే కాలు విరిగింది ఇప్పుడు ఏమైందని ఆయన కేసిఆర్ నీ ప్రశ్నించారు. ఏది ఏమైనాప్పటికీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ చేసిన అప్పులను అన్యాయాలను అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని ఈ విషయం స్థానిక సంస్థల ఎన్నికలలో బయటపడనున్నదని బిఆర్ఎస్ దుకాణం త్వరలో మూసుకోక తప్పదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# డా. రాజారావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పంబాల పర్వతాలు

దేవరకొండ నీలగిరి వార్త



బి.ఎస్.పి పార్టీ నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్, బహుజన మేధావి ఏకుల రాజారావు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా జాతీయ కాంగ్రెస్ ఎస్సీ. బీసీ. మైనార్టీల కోఆర్డినేటర్ కొప్పుల రాజు సూచనల మేరకు హైద్రాబాద్ విశ్వవిద్యాలయ సీనియర్ రీసెర్చ్ స్కాలర్ పంబాల పర్వతాలు రాజరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీలపై జరుగుతున్న సైతాంతిక దాడిని అడ్డుకోవాల్సిన ఆవశ్యకత గురించి చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న కుట్రను బట్టబయలు చేయవలసిన అవసరాన్ని చర్చించారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని చర్చించారు. భవిష్యత్తు తరాల వారు రాజ్యంగ అధ్యయనం ఎందుకు చేయాలి అనే అంశంపై నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించారు. సంస్థాగత స్థాయిలో కాంగ్రెస్ పార్టీ భావజాల వ్యాప్తి, రాజ్యాంగ పరిరక్షణ వంటి పలువిషయాలు చరించారు.

# ఎస్ టి యు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ఎస్ టి యు అవిశ్రాంతంగా పోరాడుతున్నదని హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. హుజూర్ నగర్ క్యాంప్ హైస్కూల్లో మండల నోడల్ అధికారి బి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఎస్టియు డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగపై పరిరక్షణకు ఎస్టియు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు అత్తి వెంకటేశ్వర్లు షేక్ మా భాష మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లు, సిపిఎస్ రద్దు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలని కోరారు. వేతన సవరణ సంఘాన్ని నియమించి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు జిల్లా, మండల నాయకులు పాలూరి అంజయ్య,మైసయ్య, పుత్లీబేగం, అనూష, బిల్లా రామనాథం, శ్రీనివాస్ కుమార్, జయరామ్, కళింగ రెడ్డి, కె వెంకటేశ్వరరావు, దేవిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బూట్ల వితరణ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతి శ్రీవారి ఎస్.సి.ఎస్. ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చేతుల మీదుగా బూట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ భారతి శ్రీవారి, స్థానిక వార్డ్ కౌన్సిలర్, కాసర్ల గోదావరి స్వామి, స్కూల్ హెడ్మాస్టర్ గంగా కిషన్, ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం, శ్రీనివాస్, సాయిలు, కరుణ, మానస, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో విద్యార్థులను అభినందించిన ఎస్ఐ మొగుళ్ళ శోభన్ బాబు




**నాంపల్లి నీలగిరి వార్త జనవరి 06:**

తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులకు ఆత్మరక్షణ పెరగడంతో పాటు, శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని నాంపల్లి ఎస్సై శోభన్ బాబు అన్నారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు భువనగిరి నందు జరిగిన పోటీలలో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులకు సోమవారం నాడు నాంపల్లి ఎస్సై శోభన్ బాబు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ లను అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి నాంపల్లికి, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులతో బోరు మోటారు వేయించిన కాంగ్రెస్ నాయకులు



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక నిధులతో మార్కెట్ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బోరు మోటారు వేయించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా నీటి సమస్య ఉంది అని ఎమ్మెల్యే గారి కృషి ద్వారా తమకు నీటి సమస్య పరిష్కారం అవుతుంది అని ఆనందం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి ,వెల్లుట్ల సంతోష్,అల్మాజిపూర్ సర్పంచ్ మాధవి దత్తు,గ్రామ కమిటీ అధ్యక్షుడు హన్మంతు,చిరంజీవి, ముతయ్య,పాశం రాంరెడ్డి,అమర్ గౌడ్,నర్సింహారెడ్డి, భూమ్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,అంజయ్య,కోర్న సాయిలు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

ఇందిరా మహిళా శక్తి (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం) పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో సంచార చేపల అమ్మకం వాహనం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం గాంధారి మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తేజావత్ లత కు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం నితం శిక్షణ లో 5 రోజుల పాటు సభ్యురాలికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. చేపల సరఫరాకోసం మత్స్య శాఖాధికారులు సహకారం పొందాలని, చేపల సరఫరా చేసే వారితో టై అప్ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు తేజావాత్ లత మాట్లాడుతూ, ఇంటిలో తయారు చేసే వంటకాల మాదిరిగా రసాయనాలు లేని వంటకాలు తయారు చేసి అమ్మకాలు చేపడతామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు జరుపెవిధంగా సంచార వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యాపారంలో రాణించి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి వృద్ధి అధికారి మురళీ కృష్ణ, గాంధారి మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, మహిళా సభ్యురాల్లు, ఎపిఎం, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**నేడు మునగాల మండల కేంద్రంలో ప్రజాయుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న కళాబృందం రాక**

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 06**



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలకై బహుజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు కళానాయకుల రాష్ట్ర ఇంచార్జ్ బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న అధ్యక్షతన ఫిబ్రవరి ఏడో తారీఖున హైదరాబాద్లో జరిగే లక్ష డప్పులు వేయిగొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని,ఎం.ఎస్. పి. జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, కోరారు. మునగాల మండల కేంద్రానికి, జనవరి 7న మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు కళాకారుల రథయాత్ర చేరుకుంటుందనివారుఅన్నారు, సోమవారం మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగఅధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలసోదరీ సోదరీమణులు భారీఎత్తున పాల్గొని కార్యక్రమాన్నిజయప్రదం చేయాలని అన్నారు,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ, మాట్లాడుతూ, వర్గీకరణ జరిగేంత వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు వేయ రాదని ప్రభుత్వాన్నికోరారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీజిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, తదితరులుపాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి :-**



తిమ్మాపూర్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ బ్యాగ్స్ మరియు వాటర్ బాటిల్,నోట్ బుక్స్ వితరణ

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి గత రెండు వారాల క్రితం ఆ గ్రామంలోని గ్రామస్తుల కోరిక మేరకు మండల ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్ళడం జరిగింది.సానుకూలంగా స్పందించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్కూల్లో ఉన్న విద్యార్థులు అందరికీ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్ కొనిస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి సోమవారం రోజున గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకులి తిమ్మాపూర్ గ్రామంలో మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని పిల్లలందరికీ మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత డబ్బులతో 33 మంది విద్యార్థులకు బ్యాగ్స్ మరియు వాటర్ బాటిల్స్,నోట్ బుక్స్ ఇప్పించడం జరిగింది.ఈ సంధ్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనరాయణ మాట్లాడుతూ బాగా చదువుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులు అని తెలియజేస్తూ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని తెలియజేయడం జరిగింది..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు దివ్య శ్రీ, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడీ టీచర్ గోదావరి, అమ్మ ఆదర్శ కమిటీ ఇంద్రజ , గ్రామ పెద్దలు , యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గారికి ధ్యవాదములు తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కృష్ణా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణకు శాలువతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ సర్ పాఠశాల సమస్య గురుంచి చెప్పగానే మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ వెంటనే ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి చరవాణి ద్వారా మాట్లాడించటం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు పాటశాలలో ఉన్న సమస్యలను తిరుస్తానని త్వరలోనే తిమ్మాపూర్ గ్రామానికి వస్తానని తెలిపారు.ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్,మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటి చైర్మన్ బొండ్ల సాయిలు,బిక్కనూర్ సంజీవ్ రెడ్డి, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్,గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, తిమ్మాపూర్ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్, సాయి బాబా,గంగారాం,సత్యనారాయణ, నరేందర్, వెంకట్, షెవ్వ గంగారాం, చిమ్మ సత్యనారాయణ,నీల సాయిబాబు, నరేందర్, రామ గౌడ్, ఎవన్, చాకలి రఘు, చిమ్మ సంగమేశ్వర్,తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట రాజేశ్వరి సాయిలు, నగేష్ గౌడ్, వెల్లుట్ల సంతోష్,ధనావత్ బస్సీ తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఈ సమావేశానికి హాజరై మున్సిపల్ కార్మికులకు కనీస వేతనము 26000 ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ వేతనాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం వాటర్ వర్క్స్ ఎలక్ట్రీషన్ కంప్యూటర్ ఆపరేటర్లు శానీటేషన్ కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈ సమావేశంలో ఆయన అన్నారు. అదేవిధంగా ప్రమాద వశత్తు చనిపోయిన కార్మికులకు కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అదేవిధంగా పైన ఉన్నటువంటి అధికారుల వేధింపులు మానుకోవాలని ఆయన అన్నారు. కామారెడ్డి మున్సిపల్ లో కనీస వేతనాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం నిత్యవసర సరుకులు పెరుగుతున్న జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో కామారెడ్డి మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎల్. నరసింహారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజు, ఉపాధ్యక్షులు ఎల్.దశరథ్, రైతు సంఘం నాయకులు దేవయ్య, కామారెడ్డి మున్సిపల్ నాయకులు ఎం.లక్ష్మణ్ రాజిరెడ్డి రాజు ఏ రాజు ఆర్ నర్సింగరావు అయాజ్ లక్ష్మణ్ కిషన్ జుబేర్ సుదర్శన్ శంకర్ రవీందర్ నర్సింలు సంగారెడ్డి రమేష్ రాములు అంజయ్య ఎల్లవ్వ పద్మ అంజమని లక్ష్మి కృష్ణ నీలం శ్రీనివాస్ విజయ్ కుమార్ శ్రీధర్ నరేష్ రాజా గౌడ్ నాగరాజు ప్రకాష్ ఈ కార్యక్రమంలో 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దారులకు మిఠాయి గులాబీ పువ్వుల పంపకం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**



**జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్**

రాజన్న సిరిసిల్లా జిల్లా సిరిసిల్ల పట్టణం విద్యానగర్ లో జిల్లా రవాణా సిబ్బంది జిల్లా రవాణా శాఖ అధికారి వి. లక్ష్మన్ ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి వచ్చు వాహనదారులకు మిట్టయి లు పువ్వులు పంచి పెట్టినారు, హెల్మెట్ లేకుండా వచ్చు వాహన దారులకు హెల్మెట్ ధరించు వల్ల కలుగు లాభ నష్టాల గురించి తెలియబరిచారు. ఈ కార్య క్రమములో రవాణా సిబ్బంది మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ రజినీదేవి కానిస్టేబుల్ రమ్య సౌమ్య ప్రశాంత్ హోమ్ గార్డ్ ఎల్లేష్ అటెండర్ ప్రమీల ఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో 6,90,317 ఓటర్లు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం ఫైనల్ ఎలక్టోరోల్ ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో 6,90,317 ఓటర్లు కాగా, ఇందులో 3,33,070 మంది పురుషులు, 3,57,215 మంది స్త్రీలు, 32 మంది ఇతరులు. నియోజక వర్గాల వారీగా వివరిస్తే జుక్కల్ (ఎస్సీ) నియోజకవర్గంలో 2,06402 ( 101076 పురుషులు, 105316 స్త్రీలు), ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 2,25,858 ( 108075 పురుషులు, 117781 స్త్రీలు), కామారెడ్డి నియోజక వర్గంలో 2,58,057 (123919 పురుషులు, 1,34,118 స్త్రీలు) ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 600 మంది సర్వీస్ ఎలక్టర్స్ ఉన్నారని వివరించారు.

# రెండు దొంగతనం కేసులలో ఒక కేసులో నిందుతునికి 2 సంవత్సరంల జైలు శిక్ష

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**




2000/- రూపాయల జరిమానా ఇంకో కేసులో 02 నెలల జైలు శిక్ష 1000/- రూపాయలు జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు గుర్రవానిపల్లి గ్రామంలోకి చెందిన మేకల లక్ష్మి భర్త గంగారామ్ వయస్సు 56.సంవత్సరంలు అనే మహిళ మరియు నిజామాబాద్ చెందిన చెవుల సంపూర్ణ భర్త సుదర్శన్ 45 అనునామెది బంగారు పుస్తెల తాళ్లు దొంగ తనంనకు పాల్పడిన వడ్డేపల్లి ఎరుకల సత్యం తండ్రి రాజ వీరు 43 గ్రామం ఊటూరు మానకొండూరు మండల%శీ% తేది.26-03-2018 రోజున రెండు కేసులలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగింది విచారణ అనంతరం విచారణ అధికారి ప్రవీణ్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాది%శీ%చగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి గారు నేరస్తులకు ఒక కేసులో 2 సంవత్సరంల కారాగార జైలు శిక్ష మరియు 2000/- మరియు రెండవ కేసులో 2 నెలల కారాగార జైలు శిక్షతో పాటు 1000/- రూపాయలు జరిమానా విదించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

# 4 లక్షల 76 వేల 345 ఓటర్లతో తుది ఓటరు జాబితా విడుదల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత్ ఎన్నికల సంఘం ఆదేశాలు అనుసరించి ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 4 లక్షల 76 వేల 345 ఓటర్లతో జిల్లా తుది ఓటరు జాబితా విడుదల చేశామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు సిరిసిల్ల జిల్లాలో 2 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 4 లక్షల 76 వేల 345 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని మహిళా ఓటర్లు 2 లక్షల 47 వేల 46 మంది పురుష ఓటర్లు 2 లక్షల 29 వేల 352 మంది, ఇతర ఓటర్లు 37 మంది నమోదయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 169 సర్వీస్ ఓట్లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

# చెప్పినట్టు వినకపోతే చర్యలు తప్పవు: ఏఎస్పీ చైతన్య రెడ్డి


**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



రౌడీ షీటర్లు తమ పద్ధతి మార్చుకోవాలని, చెప్పినట్టు వినకపోతే కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయం వద్ద పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇకపై ఎలాంటి కేసులలో గాని, చిన్న చిన్న విషయాల్లో గాని ఇన్వాల్వ్ కాకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని హెచ్చరించారు. చెప్పిన విధంగా నడుచుకోకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీరామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జి హెచ్ ఎం సి సెక్షన్ అధికారి అండ దండలతో అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ లోని రోడ్ నెం 2 ఆర్టిసి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 400 గజములలో భారీ షెడ్డు నిర్మాణం జరుగుతుంది.

ఇట్టి అక్రమ నిర్మాణం పైన స్థానికులు భారీ ఎత్తున ఫిర్యాదులు చేసిన గాని జిహెచ్ఎంసి అధికారులు నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహారిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓ సెక్షన్ అధికారి అయితే ఫిర్యాదుదారులను బెదిరించడం గమనార్హ%శీ% ఇట్టి షెడ్డు నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడు గతంలో కూడా ఇలాగే ఏలాంటి అనుమతులు లేకుండా ఇదే దీప్తి శ్రీనగర్లో రెండు షెడ్లు నిర్మించి వ్యాపారం చేస్తున్నాడు అతనికి ఇలాంటి వ్యవహారాలు అలవాటు అయినాయి కాబట్టి జిహెచ్ఎంసి అధికారులను లొంగదీసుకుని అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడు ఇట్టి నిర్మాణం వలన ప్రజలకు ప్రభుత్వానికి ఎంతో నష్టం చేకూరుతుంది జిహెచ్ఎంసి నిధులకు భారీ ఎత్తున గండి పడుతుంది కావున వెంటనే సంబంధిత అధికారులు డిప్యూటీ కమిషనర్ ఏసిపి పరిశీలించి ఇట్టి అక్రమ నిర్మాణం పైన చర్యలు తీసుకోవాలని స్థానికలు కోరుతున్నారు ..ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని సెక్షన్ అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రేణుక ఎల్లమ్మ నిత్యాన్న దాన సత్ర క్యాలెండర్ ఆవిష్కరణ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ పట్టణంలో నెలకొల్పిన అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర-2025 క్యాలెండర్ ను ట్రస్ట్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు హీరో తల్వార్ సుమన్ గౌడ్ హైదరాబాద్ కూకట్ పల్లిలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో గౌడ నిత్యాన్నదాన సత్రం నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిరోజు వచ్చే గౌడ భక్తులకు ప్రతిరోజు నిత్య అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ్ నిత్య అన్నదాన సత్రం ట్రస్టు చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ నిత్యాన్న దాన సత్ర క్యాలెండర్ ఆవిష్కరణ హర్షణీయమని అన్నారు. హీరో తల్వార్ సుమన్ గౌడ్ వేములవాడలో ట్రస్ట్‌ను ప్రారంభించడం జరిగిందని ట్రస్ట్ ఆధ్వర్యంలో 289 రోజులుగా నిర్విరామంగా భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులకు తక్కువ ధరలకే ట్రస్టు భవనంలో ఏసీ/ నాన్ ఏసీ వసతి గదుల సేవలను అందిస్తున్నామని సూచించారు.మున్ముందు ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ట్రస్ట్ కు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మోర్ల ఏడుకొండలు గౌడ్ జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు వేముల నరసింహారావు గౌడ్, జై గౌడ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లారి సత్యనారాయణ గౌడ్ జై గౌడ సేన ప్రచార కమిటీ అధ్యక్షులు బొమ్మగంటి రామకృష్ణ గౌడ్ ఎల్ఐసి ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ ఆఫీసర్ మూర్ల కామేష్ గౌడ్ గౌడ సేన జాతీయ నాయకులు వేములవాడ గౌడ సత్రం సభ్యులు రామకృష్ణ గౌడ్ మల్లేశం గౌడ్ విక్రాంత్ రాజు గౌడ్ కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా ధర్నా నిరసన కార్యక్రమాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ నియేజకవర్గ ఇన్చార్జి చెల్మెడ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ కోనరావుపేట చందుర్తి మండల కేంద్రంలో రైతులను ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతాంగానికి సంఘీ భావంగా నిరసన కార్యక్రమాలు నిర్వించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్ అధ్యక్షులు గోస్కల రవి అర్బన్ మ్యకల రవి చందుర్తి మ్యాకల ఎల్లయ్య కోనరావుపేట దేవయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు మండల కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

## మామునూరు ఎయిర్ పోర్టు కోసం భూముల సర్వే ప్రారంభం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ప్రజల చిరకాల కోరిక మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కావలసిన నిధులను, జీవోలను విడుదల చేసిన సంగతి తెలిసిందే ఈ క్రమంలో ఏర్పోర్ట్ నిర్మాణానికి కావలసిన భూమిని సర్వే చేయడం అవసరం కాబట్టి సోమవారం కిలా వరంగల్ మండల తహసిల్దార్ నాగేశ్వరరావు తోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆనందం, కీర్తన్, సర్వేయర్ రజిత, రోడ్లు భవనాల శాఖకు చెందిన ఏ ఈ ఈ రాజ్ కుమార్ తదితర సిబ్బంది నక్కల పెల్లిలోని భూములను సర్వేతో ప్రారంభించారు.సుమారు నక్కల పెల్లి పరిధిలో 49. 36 ఎకరాలు, గాడి పెల్లి ప్రాంతంలో 197.21 ఎకరాలు మొత్తం సుమారు 247 ఎకరాల భూమి సర్వేలో భాగంగా ముందుగా నక్కలపల్లి లోని భూముల సర్వేను ఉదయం నుండే ప్రారంభించారు.ఈ క్రమంలో ఆయా భూములకు సంబంధించిన రైతులు తమ తమ పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని రావడం తమ భూముల గురించి సంబంధిత అధికారులకు వివరించడం కనిపించింది.అయితే నగరానికి అత్యంత సమీపంలో మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి విలువైనటువంటి ఈ భూములకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరారు. తాము భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకొని వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశలో భాగంగా మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం రైతుల నుంచి భూమిని తీసుకునేందుకు సర్వే చేస్తున్నట్లు చెప్పారు.సుమారు 15 రోజుల పాటు ఈ సర్వే కొనసాగుతుందని అన్నారు.ఆయా రైతులు తమకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలతో వచ్చి వివరాలు వెల్లడించాలని కోరారు.

## పాలమూరు పండుగ సాయన్న ముదిరాజ్ అవార్డుల మహోత్సవం

### పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కేంద్రీయ విశ్వవిద్యాలయం పాలమూరు బిడ్డ శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాలమూరు పండుగల సాయన్న ముదిరాజ్ అవార్డుల ప్రధానోత్సవం నిజాం కాలేజ్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరుపుకోవడం విశేషం. ఈ ముఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మరియు తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని సందేశాలు ఇస్తూ బీసీ ఉద్యమానికి కాకుండా పండుగ సాయన్న ఆశయాలను సాధించడానికి సాయి శక్తిగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది. సభాధ్యక్షులు పాలమూరు బిడ్డ శివ ముదిరాజ్ పండుగ సాయన్న ఆశయాలను పోరాటాలను ముందుకు తీసుకెళ్లి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేద్దామని ముదిరాజులకు ముఖ్యంగా బీసీ లందరికీ పిలుపునివ్వడం జరిగింది. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం బీసీలకు న్యాయం జరుగుత లేదని బీసీలందరూ ఏకమై పోరాటంతో అధికారం సాధించుకోవాలని తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ పులిబిడ్డల సింహాల ఉన్న మన బీసీలు ముదిరాజ్ బిడ్డలు తమ చరిత్రను తామే అధికారం సాధించి రాసుకోవాలని పిలుపునిచ్చారు ప్రాణానికి తెగించి పండుగల సాయన్న నిజాం ముష్కరులను బ్రిటిష్ అధికారులను ఎదిరించి పోరాటం చేశారని మనం కూడా పోరాట పటిమను ధైర్యాన్ని తెచ్చుకొని పండుగ సాయన్న లాగా తిరుగుబాటు చేయక తప్పదని బీసీలకు మరియు ముఖ్యంగా ముదిరాజులకు ఈ ఉద్యమ పోరాటంలో భాగస్వాములు



కావాలని పిలుపునిచ్చారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తమ సందేశంలో పండుగ సాయన్న చేసిన గొప్ప పోరాటాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు పేదోళ్లకు చేసిన సహాయం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తెలతాడు భోజన ఖర్చులు పండుగ సాయన్న ఇవ్వడం గొప్ప విశేషం బ్రిటిష్ వాళ్ళు నిజాం ముష్కరులు పండుగ సాయన్నను దొంగని రావిన్ హుడ్ అని పేరు పెట్టి ప్రాణాలు తీశారు చాలా అన్యాయం పేదలకు సహాయం చేస్తూ బలవంతుడైన పండుగల సాయన్న ధనవంతులను దోచి పేదోళ్లకు అన్నం పెట్టడం జరిగింది పాలమూరు బిడ్డలు ఇప్పుడు కూడా పండుగల సాయన్నను కీర్తిస్తూ పోచమ్మ నాటకాల రూపంలోజ్ఞాపకం చేస్తున్నారు 54 శాతం ఉన్న బీసీలు అగ్రవర్ణాల వాళ్లకు అడుగు లకు మడుగులోతి డబ్బు కోసం పదవి కోసం అమ్ముడుపోవడం అంత మంచిది కాదని బీసీలందరూ ముఖ్యంగా ముదిరాజ్ జాతి 40 లక్షల భాగస్వామ్యంతో ముందుకు వస్తే 40 లక్షల యాదవులు 40 ఇతర కులాలను అందర్నీ కలుపుకొని పోరాడితే అధికారం మనది ఈ మధ్యన మేము రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసి అందరి భాగస్వాములుగా కలుపుకొని ఏకం చేసి ఐకమత్యంతో 2029లో తప్పక అధికారానికి మనం వస్తామని గంటాపతంగా రామచంద్ర యాదవ్ పేర్కొనడం జరిగింది బీసీలు కొద్దిపాటి అభివృద్ధి చెందిన కులాలైన గౌడ్స్ యాదవులు ముదిరాజ్ మున్నూరు కాపు పద్మశాలి మిగతా కులాలను కలుపుకొని మన ఓట్లు మనకేఅని నినాదంతో సమన్వయంగా ఒకరికొకరు సహకరించుకుంటూ అధికారం హస్తగతం చేసుకుందామని బీసీలకు ముఖ్యంగా ముదిరాజులకు పిలుపునివ్వడం జరిగింది రాబోయే స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి కౌన్సిలర్ కౌన్సిలర్ కార్పొరేటర్ మున్సిపల్ చైర్మన్ మిగతా వాటికి మన బీసీలు అత్యధిక స్థాయిలో పోటీ చేయాలని బీసీలకు పిలుపునిచ్చారు మన సత్తా ఏంటో మన ఓట్ల ద్వారా మనం చాటుదాం అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుదాం మీరందరూ భాగస్వాములు కావాలని బీసీలకు ముదిరాజులకు పిలుపునిచ్చారు.

పండుగ సాయన్న చరిత్రను లిఖితపూర్వకంగా పుస్తకం ఆవిష్కరించిన జనార్దన్ పోరాటం చేస్తేనే అధికారం వస్తుందని పండుగ సాయన్న పాపన్న గౌడ్ బీసీ నాయకులు ఎందరో పోరాటం చేశారు గొల్ల కొండ ను గొల్ల యాదవులే నిర్మాణం చేశారు తర్వాత గోల్కొండ గా మార్చిన నిజాం ముస్కరులు కూడా ఏమి చేయలేకపోయారు మన బీసీలు ముఖ్య భాగం కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘం జాతీయ అధ్యక్షులు విజయభాస్కర్, భావన నిర్మాణ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అనంతయ్య, వనపర్తి జిల్లా మేకల గొర్రెల పెంపకం దారిలో జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, ముదిరాజ్ పెద్దలు బీసీ పెద్దలు బీసీ నాయకులు పాల్గొని పోరాటం చేసిన నాయకులకు కార్యకర్తలకు ముఖ్యులకు పండుగ సాయన్న అవార్డులను ప్రధానం చేయడం జరిగింది.

## రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత నూతన సంఘం కార్యవర్గం




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



పొలాస నరేందర్ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా

రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం అనుమతితో ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం వేములవాడలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు సమక్షంలో వారి అనుమతితో జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ ప్రకటించగా నూతనంగా నియామకం అయిన జిల్లా కార్యవర్గానికి అధ్యక్షులు కొండ దేవయ్య నియామక పత్రాలను అందజేసి వారిని గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య తో పాటుగా జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ శాలువాలతో సన్మానించి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం కార్యవర్గం పొలాస నరేందర్ అధ్యక్షులు వేములవాడ గాజుల బాలయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల తీగల శేఖర్ గౌడ్ ప్రధానకార్యదర్శి. సిరిసిల్లా మారం కుమార్ ఉపాధ్యక్షులు వేములవాడ గోగికారి సత్యం ఉపాధ్యక్షులు కందుకూరి రామాగౌడ్ కార్యదర్శి తంగలపెల్లి దుంపేట రవీందర్ ఉపాధ్యక్షులు అంబాటి సంతోష్ ప్రచార కార్యదర్శి వేములవాడ మైలార%శీ% రాము అధికార ప్రతినిధి ఎండీ పీర్ మహ్మద్ కార్యనిర్వహక కార్యదర్శి చింతకుంట వెంకటేష్ కార్యనిర్వహక కార్యదర్శి నీలం శేఖర్ కార్యనిర్వహక కార్యదర్శి నాంపల్లి చొప్పదండి వేణు కార్యదర్శి సిరిసిల్ల ధొంత శ్రీనివాస్ కార్యనిర్వహక కార్యదర్శి ముద్రకొల ఆంజనేయులు కార్యదర్శి పిన్నింటి హన్మాండ్లు కార్యదర్శి రామస్వామి గౌడ్ కార్యదర్శి చందనం సత్యనారాయణ కార్యదర్శి ధువ్వాక గంగాధర్ కార్యదర్శి. వాసంవేని దేవరాజు. కార్యదర్శి బండారి శ్రీనివాస్ కార్యదర్శి కనపర్తి హ్యాన్మాండ్లు కార్యవర్గ సభ్యులు. దుంపట పెల్లి రాజేశం. కార్యవర్గ సభ్యులు చిర్లం మల్లేష్ యాదవ్. కార్యవర్గ సభ్యులు లింగంపల్లి దేవయ్య. కార్యవర్గ సభ్యులు కోయినేని నీలి రవీందర్ ఉపాధ్యక్షులు గుజ్జె రమేష్ కార్యదర్శి సిరిసిల్ల గూడూరి భారత్ కార్యదర్శ పుతే బాలయ్య. కార్యవర్గ సభ్యులు ఇరుకుళ్ళ భాస్కర్ కార్యదర్శి గోషిక శ్రీనివాస్. కార్యదర్శి మహ్మద్ సంధాని కార్యదర్శి. ˇందుకూరి రామాగౌడ. కార్యదర్శి ఏంఏ రాహిల్. కార్యదర్శి ఉయ్యాల భూ మయ్య కార్యదర్శి గత అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని వాగ్దానాలను చేయడం జరిగిందని చేసిన వాగ్దానాలను అమలు చేయడం చేయాలని బీసీల జనాభా ప్రకారంగా రానున్న ఆర్థిక బడ్జెట్ లో నిధులను కేటాయించాలని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని కోరారు.అంతరించిపోతున్న బీసీ కులవృత్తులు కాపాడుటకు అన్ని బీసీ కులాలకు ఆర్థిక కార్పొరేషన్లను మంజూరు చేసి తగిన నిధులు కేటాయించాలని జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు నూతనంగా బీసీ సాధికారిత సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం అయిన గాజుల బాలయ్య మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారం కొరకు బీసీలు అంత ఐక్యంగా ఉండాలని అన్నారు.తూపుకారి సత్తయ్య పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బీసీ సాధికారిత సంఘం వేములవాడ మరియు సంఘ నాయకులు కనపర్తి సుధాకర్ కుంభం రవీందర్ మ్యాన్ రాజేష్ చెను హీలపతి మంతెన దర్జెష్ బుర్గుపెల్లీ రామస్వామి ఇస్థారి నేరెళ్ల నారాయణ పాల్గొన్నారు.

## క్రషర్ "టిప్పర్" ఢీకొని దంపతులకు తీవ్రగాయాలు

**మొగిలిచెర్ల ప్రధాన రోడ్డుపై వెళ్తున్న బైక్ ను, వెనుకనుండి బలంగా ఢీకొట్టిన టిప్పర్, ప్రాణాలతో బయటపడ్డ దంపతులు. ప్రధానరోడ్లపై ఇష్టారాజ్యంగా నడుస్తున్న క్రషర్ టిప్పర్లు..?, స్పందించని క్రషర్ యజమాని? క్రషర్ యాజమానుల అత్యాశ? బీహార్ యువకులే డ్రైవర్లు.**




వరంగల్ బ్యూరో

సోమవారం రోజున ఉదయం, కాశిబుగ్గకు చెందిన బయ్య సమ్మయ్య పోచమ్మ దంపతులు, కాశిబుగ్గ నుండి ఆత్మకూరుకు వెళ్తున్న క్రమంలో, మొగిలిచర్ల ప్రధాన రహదారిలో గల మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ సమీపంలోకి రాగానే, క్రషర్ కి సంబంధించిన "టిఎస్03యుబి8467" అను నంబర్ గల "టిప్పర్" అతివేగంతో, అజాగ్రత్తగా బీహార్ కి చెందిన యువకుడు నడుపుతూ, బైక్ పై వెళుతున్న బయ్య సమ్మయ్య దంపతులను వెనకనుండి బలంగా ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగి తీవ్ర గాయాలతో, త్రుటిలో ప్రాణలతో బయటపడ్డారు దంపతులు. ఢీకొట్టిన వెంటనే దంపతులిద్దరూ అక్కడే కింద పడిపోయారని, తలకు తీవ్రగాయం అవడంతో, రోడ్డుపై అధిక రక్తస్రావం అయి అస్వస్థతకు గురికావడంతో వారిని చూసిన స్థానికులు వెంటనే, ప్రమాదానికి కారణం అయిన ట్రిప్పర్ను ఆపి, గీసుగొండ పోలీసులకు సమాచారం ఇచ్చారు. గీసుగొండ పోలీసులు వచ్చి ప్రమాదానికి కారణమైన టిప్పర్ ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. టిప్పర్ డీ కొట్టడంతో కిందపడ్డ దంపతులకు కాలుకు, తలకు బలమైన గాయాలు కావడంతో, వెంటనే స్థానికులు గాయపడిన దంపతులను 108 ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్రగాయం అవడంతో ఎంజీఎం నుండి ములుగురోడ్డు లోని గార్డియన్ ఆసుపత్రికి తరలించారు కుటుంబసభ్యులు. గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు వైద్యులు. యాక్సిడెంట్ చేసిన వెంటనే బీహార్ యువకుడు పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. ట్రిప్పర్ నడిపిన బీహార్ యువకుడికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా కలిగి లేదని సమాచారం. డ్రైవర్ ను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. క్రషర్ వ్యాపారి సంపత్ రావుకు చెందిన టిప్పర్లు ప్రతిరోజు ఇదే రోడ్లపై బీహార్ వ్యక్తులచే ఇష్టారాజ్యంగా నడపబడుతూ, అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నారు అని స్థానికుల ఆవేదన. అజాగ్రత్తగా ట్రిప్పర్ నడిపిన డ్రైవర్ పై, ఎలాంటి అనుమతులు లేకుండా ట్రిప్పర్లను ఇష్టారాజ్యంగా నడుపుతూ, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా టిప్పర్లను నడిపిస్తున్న క్రషర్ యజమాని సంపత్ రావుపై చర్యలు తీసుకోవాలని బాధితుల కుటుంబ సభ్యులు గీసుగొండ పోలీసులను కోరుతున్నారు. అయ్యప్ప దీక్షలో ఉన్న బయ్య సమ్మయ్య, మరో వారం రోజుల్లో అయ్యప్ప మాల విరమణ చేసే ముందే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడంతో, అయ్యప్పస్వామి దీవెనలతో, తీవ్ర గాయాలతో ప్రాణప్రాయం నుండి బయటపడ్డారని అంటున్నారు. ప్రమాదానికి కారణం అయిన క్రషర్ టిప్పర్ యజమానికి సమాచారం ఇచ్చిన కానీ జరిగిన ప్రమాదంపై రెస్పాండ్ కావట్లేదు అని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీరాం రాజుకు మంత్రి కొండ సురేఖ నివాళి




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శివనగర్ కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీరాం రాజుకు మంత్రి కొండా సురేఖ నివాళి అర్పించారు. శివనగర్ లోని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను వారి నుంచి తెలుసుకున్నారు. శ్రీరాం రాజు భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరఫున వారికి అందాల్సిన ప్రయోజనాలతో పాటు, వారికి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామని మంత్రి సురేఖ భరోసానిచ్చారు.

## జాతీయ భద్రత వారోత్సవాలు, చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం హన్మకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపి కవిత, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య తదితరులు.

## 27వ డివిజన్లో వైభవంగా శ్రీ రమ్యానంద భారతి స్వామి జన్మదిన వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహా స్వామి వారి కుమార్తె శ్రీశ్రీశ్రీ రమ్యానంద భారతి స్వామి వారి 39వ జన్మదిన పురస్కరించుకొని 27 డివిజన్లోని పెద్దమ్మ తల్లి ఆలయ పరిధిలో కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా చింతాకుల సునీల్ కుమార్ గారు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, చిమ్మరసాగర్ ,ఐలోని రాజు, సీరబోయిన మహేష్ ,యాల అరుణ, నర్రసత్యం, బల్సుకురు గోపి, నర్ర రాజేష్, ధనలక్ష్మి, వాణి, శ్రీదేవి,ముదిరాజ్ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## తాటి చెట్టు పై నుండి పడి గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన గట్టు నరేష్ గౌడ్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన నాళ్ళం యాకాంబ్రం గౌడ్ వృత్తి ధర్మంలో తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు అయినాయని తెలిసి హాస్పిటల్లో పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ ఈ సందర్భంగా గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ పది రోజుల వ్యవధిలో పర్వతగిరి మండలంలో ముగ్గురు గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురి అయ్యారని ఒక సోమారం గ్రామానికి చెందిన వారే ఇద్దరు కావడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం కల్లు గీతా వృత్తి రక్షణకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు రోజు రాష్ట్రంలో పదుల సంఖ్యలో గీతా వృత్తి ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపానికి పోలేదని ప్రభుత్వంపై గట్టు నరేష్ గౌడ్ ధ్వజమెత్తారు.. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రమాదానికి గురి అయిన గీతా కార్మికులకి మెరుగైన వైద్యం కోసం ప్రవేట్ హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే వందల సంఖ్యలో గీతా వృత్తి ప్రమాదాలు జరుగుతున్న ఏమి తెలియనట్టుగా చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జరిగిన ప్రమాదాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి రాజీనామా చేయని యెడల తెలంగాణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రమాదాలకు బాధ్యున్ని చేస్తూ సంబంధిత మంత్రిపై కోర్టుకెళ్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాగపురి వెంకటేష్ గౌడ్ రాజేష్ గౌడ్. రాజు గౌడ్ . రమేష్ గౌడ్ తదితర గౌడ నాయకులు బాధితుడిని పరామర్శించి మనోనిభరాన్ని అందించారు.

## రూ. 2 కోట్ల గంజాయి, డ్రగ్స్ కాల్చివేత.

### 831 కేజీల గంజాయి,11 గ్రాముల ఎండిఎంఎ దహనం



ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 6

ఖమ్మం, మధిర, నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 91 కేసుల్లో పట్టుబడిన 831 కేజీల గంజాయి, 11గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను గోపాల్ పేట్ గ్రామం, తల్లేడ మండలంలో ప్రభుత్వ అమోదిత ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటేడ్‌లో సోమవారం కాల్చివేశారు.డిస్పోజల్ అధికారి ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి అదేశాల మేరకు రూ. 2 కోట్ల విలువ చేసే గంజాయి, డ్రగ్స్‌ను దాహనం చేశారు. డ్రగ్స్‌ను కాల్చివేసిన అధికారుల్లో డిప్యూటి కమిషనర్ జి . జనార్థన్‌రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్, డీసీఈఓ నాగేందర్‌రెడ్డి,ఎస్‌హెచ్‌ఓలు పాల్గన్నారు.గంజాయి, డ్రగ్స్‌ను కాల్చివేసిన ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందిచారు.

## రోడ్డు భద్రతపై స్కూల్ విద్యార్థులకు అవగాహన




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వరంగల్ ఆర్టీవో ఆధ్వర్యంలో రంగసాయిపేట ప్రాంతంలోని స్కూల్ విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్( ఎం వి ఐ) శోభన్ బాబు మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, ఫుట్ పాత్ మొదలైన అంశాలపై వివరించారు.రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## నేడు రామ అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ సీతా రామ చంద్రస్వామి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు రామా వతారంలో దర్శనమిస్తున్న భద్రాద్రి రాముడు జైశ్రీరామ్.

## ఫేస్బుక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




వరంగల్ నగర పరిధిలో ఏనుమాముల ప్రాంతంలో ఐలమ్మ నగర్ సుందరయ్య నగర్ ఎన్టీఆర్ నగర్ ఎస్ ఆర్ నగర్ మార్చ్ నగర్ ఈ ప్రాంతాలలో నిరుపేద వృద్ధులకి స్నేహగీతము ఫేస్బుక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చలికాలం దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. సుమారు 220 కుటుంబాలకి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా స్నేహ గీతముఅడ్మిన్ దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి కులమతాలకు అతీతంగా ముఖ పరిచయం లేని ఫేస్బుక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది గతంలో నిత్యవసర సరుకులు వృద్ధులకి వితంతువులకి బట్టలు పంపిణీ పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ సోమవారం వృద్ధులకి వికలాంగులకి దుప్పట్ల పంపిణీ ఇట్లాంటి కార్యక్రమాలు స్నేహగీతము ఫేస్బుక్ ఫ్రెండ్స్ ఆధ్వరంలో చేపట్టడం జరుగుతుంది తెలంగాణ ఆంధ్ర ఇతర రాష్ట్రాల నుంచి ఇతర దేశాల్లో ఉండబడే ఫ్రెండ్స్ కూడా సహాయ శాఖ లభించడం జరిగింది. ఈరోజు వరకు 220 దుప్పట్లు పంపిణీ చేసిన పరిస్థితి ఎలాంటి సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి సేవా కార్యక్రమాలు స్నేహగీతం ఆధ్వర్యంలో ఎప్పుడు పెట్టిన స్నేహగీతము టీం సభ్యులు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాడియేటర్ నీల రమాదేవి రఘుబాబు శ్రీనివాస్ శ్రీరామ్ కొత్తపెల్లి సునీల్ భాస్కర్ రాజు గౌడ పాండురంగం రాజు సలీం రాజశేఖర్ కుమారస్వామి లింగస్వామి నరేష్ రాజు రమ పాల్గొన్నారు.

## రైతు భరోసా రూ ఎకరానికి 15000 ఇవ్వాలి

### రూ 12,000 ఇస్తానందుకు నిరసన





ముదిగొండ నీలిగిరి వార్త జనవరి 6.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం లో రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా ఎకరాకు రూ 1500 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఇవ్వాల్సిన రైతు భరోస బకాయితోపాటు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయాలని వారు డిమాండ్ చేశారు 15000 ఇస్తానన్న ముఖ్యమంత్రి 12 వేలే ఎకరాకి ఇస్తానని చెప్పడం సిగ్గుచేటు అని పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి రైతు బందు మాజీ మండల కన్వీనర్ పొట్లవెంకట ప్రసాద్ లు ఆరోపించారు .అనంతరం తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బారసా జిల్లా నాయకులు బంక మల్లయ్య కార్యదర్శి గడ్డం వెంకట్ నాయకులు కోటి అనంత రాములు ఎస్కే ఖాజా మల్లెపల్లి శంకర్ నాగార్జున సామినేని నాగేశ్వరరావు రైతులు కొమ్మూరి వెంకయ్య కె రంగారెడ్డి పచ్చ సీతారామయ్య సత్యనారాయణరెడ్డి తోటమల్ల గురుమూర్తి షేక్ లాల్ సాహెబ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం నీలిగిరి వార్తా బ్యూరోజనవరి 6:

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్సా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన వరంగల్ గ్రేటర్ మేయర్ గుండు సుధారాణి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనుటకు సోమవారం హైద్రాబాద్ నుండి చాపర్ లో జిల్లా కు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఆర్ట్స్ సైన్స్ కళాశాల హెలిప్యాడ్ వద్ద మరియు హన్మకొండ లోని ఆర్ బి గెస్ట్ హౌజ్ లో రాష్ట్ర రవాణా బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న సీఐ మురళీ

### రెండు ఇసుక లారీలు సీజ్ చేసిన ముదిగొండ పోలీసులు

ముదిగొండ నీలగిరి వార్త జనవరి 6.




ఆంధ్రా నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను సీజ్ చేసిన ముదిగొండ పోలీసులు. సోమవారం ఉదయం ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ. మురళి ఉత్తర్వుల ప్రకారంగా ఏ.యస్.ఐ యస్. శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి న్యూ లక్ష్మీపురం హైవే అండర్ పాస్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇందుగుపల్లి ర్యాంపునుండి ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్ర ఆదాయానికి నష్టం కలిగించే విధంగా ఇసుకను వారి లారీలలో అక్రంగా తరలిస్తుండగా వారిని పట్టుకుని, రెండు ఇసుక లోడ్ తో ఉన్న లారీలను స్వాధీన పరుచుకుని లారీ డ్రైవర్లు అయిన కోటా గోపి తండ్రి వెంకటేశ్వర్లు రూరల్ అఫ్ బండిపాలెం గ్రామం, పత్తిపాటి జీవరత్నం తండ్రి ఏసోబు, రూరల్ ఆఫ్ నందిగామ మరియు లారీ ఓనర్ చింతా సూర్యనారాయణ తండ్రి సూరిబాబు రూరల్ ఆఫ్ తోటచర్ల అనే వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలకు విరుద్దంగా ఇసుకను తరలించినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఉక్కుపాదం మోపుతామని ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ మురళి అక్రమ రవాణా దారులను హెచ్చరించారు.

## బ్రాండ్ ఎక్స్పో డైమండ్ లెదర్స్ షాపును ప్రారంభించిన 13వ డివిజన్ కార్పొరేటర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



13వ డివిజన్ ఎల్బీనగర్ లో బ్రాండ్ ఎక్సపో డైమండ్ లెథర్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి విచ్చేస రిబ్బన్ కట్ చేసి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్బంగా కార్పొరేటర్ ని బొకే అందించి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో 21 డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ ఫుర్కాన్ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించాలి

### కొణిజెర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరోజనవరి 6

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం, సిగ్గు పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఎం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆస్ర , పవిత్ర దీక్షిత్ , ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే. జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

